# ప్రేమ బలం

రంగనాథ్

"అకాలమృత్యుహరణం, సర్వవ్యాధి నివారణం, సమస్తపాపక్షయకరం, శ్రీ విష్ణు పాదోదకం,పావనం, శుభం" అంటూ రామశర్మగారు తీర్థాన్ని ఆ ముసలిబ్రాహ్మడి చేతిలో మూడుసార్లు పోసారు. వడలిపోయి వణుకుతున్న చేతులతో నోట్లో పోసుకున్నాడు, ఆ ముసలాయన. ఆయన తరువాతతీర్థంకోసం చెయ్యి జాపినది పదహారేళ్ల అమ్మాయి. తన కోమల సుకుమార హస్తాలతో ఆమె, భగవత్పాద తీర్థాన్ని, కళ్ల కద్దుకొనిగ్రహించింది. ఆమె తరువాత మరి యిద్దరు స్త్రీలూ, ఇంకొక నడివయస్సాయనా తీర్థం తీసుకొన్నారు. తీర్థం ఇవ్వడంఅయిపోగానే, రామశర్మగారి భార్య, లక్ష్మీదేవి పళ్ళెంలో ప్రసాదం తీసుకువచ్చి అందరికీ యిచ్చారు. ప్రసాదం పంచటంతో పూజ అయిపోయినట్లే.

రామశర్మగారు పూజాగృహంలోంచి చెట్లలోనీరు పొయ్యటానికిపెరట్లోకి వెళ్లారు. పూజచూడటానికి వచ్చినవారంతా సుమారు మూడు గంటల్నుంచీ యథావిధిగా పువ్వులతోనూ, తులసితోనూ, కుంకుమతోనూ పూజ చేయబడ్డ



సింహాసనంలోని, వెండివి గ్రహాల్నిచూసి నమస్కరించారు ఆ పూజాగృహంలో మధ్య ఒక చలువ రాతి మంటపం, ఆ మంటపంమీద సీతారామ లక్ష్మణులూ, లక్ష్మి, గణపతి, ఈశ్వరుడు మొదలైన దేవతలవిగ్రహాలు, గులాబీ, చామంతి, మందారా, పారిజాతం ఇంకా అనేక రకాల పువ్వులచే పూజింపబడ్డవి ఉన్నాయి. అగరొత్తుల ధూపం గాలిలో పయనిస్తోంది వెనక్కాల గోడ మీద పెద్ద తైలవర్ణ చిత్రం సూర్యభగవానుడు రథంమీద సప్తాశ్వాల పగ్గాలూ చేబూనిన అణూర సారధితో సహా, పయనిస్తూన్న దృశ్యాన్ని చిత్రించినది ఉంది. గోడలనిండా దేవుళ్ల చిత్రాలు అలంకరించి ఉన్నాయి.

పెరట్లోంచి రామశర్మగారు హాలులోకి వెళ్లగానే పూజ చూడటానికి వచ్చినవారంతా ఒక్కొక్కరే ఆయనకు నమస్కరించి, ఆయన ఆశీర్వాదం పొంది వెళ్లిపో నారంభించారు. ప్రొద్దున్న పూజయిం తరువాత హాలులో పడకకుర్చీలో కూర్చొని ఒక పావుగంటసేపు పేపరు చూసుకోవడం ఆయనకు అలవాటు

తీర్థం పుచ్చుకోడానికి వచ్చిన ముసలి బ్రాహ్మడు హాలులోకి వచ్చి, వస్తూనే శర్మగారి కాళ్లమీద పడ్డాడు. ఆయన, "అహహ ! ఇదేమిటి?" అంటూ ఆ బ్రాహ్మణ్ణి లేవనెత్తి ప్రక్క కుర్చీలో కూచోపెట్టారు. ఆ ముసలాయన "బాబూ ! నాకు డెబ్బయ్యేళ్లు నిండాయి నీలాటి తపశ్శాలి నెక్కడా చూడలేదు. నేను చాలా ఆపదలో ఉన్నాను నిజానికి ... నేను కాదు .... ఆ—పిల్ల—నా మనవరాలు. అది ఆపదలో ఉంది మీ బిడ్డలాంటిది దాని అవస్థకేదైనా తరణోపాయం చెప్పాలి" అన్నాడు కళ్లల్లో నీళ్లతో, వణుకుతున్న కంఠంతో.

రామశర్మగారు ముసలాయన్నీ, గుమ్మందగ్గర వినయ విధేయతలు ఉట్టిపడేట్టు నిల్చున్న అమ్మాయినీ చూశారు. ఆమె మెడలో నల్లపూసల్ని చూస్తూ, ఆమె చేసిన నమస్కారానికి "దీర్ఘ సుమంగళీభవ !" అని ఆశీర్వదించారు. శర్మగారి ముఖంలో తేజస్సూ, దయా, సానుభూతీ ఎల్లప్పుడూ తాండవిస్తూ ఉంటాయి. ఎవరైనా ఆపదల్లో ఉన్నారంటే ఆయన పూర్తిగా కరిగిపోతారు ముక్కుపచ్చలారని అమ్మాయీ, ముసలి వగ్గు తాతా, ఇద్దరూ తన సహాయం కోరి వచ్చారు. ఆయన మనస్సులోనే భగవంతుణ్ణి ప్రార్థించారు. "స్వామీ ! దయామయా ! వీరి ఆపద తొలగించవయ్యా !" అని. ఒక్క నిముషం ఆగి ముసలాయన వైపు చూసారు.

"బాబూ ! మేం ప్రస్తుతం ఇక్కడికి పది మైళ్ల దూరంలో ఉన్న పెదపాడు గ్రామంలో ఉంటున్నాం. నేను సంగీత పాఠాలు చెప్పుకుంటూ బ్రతుకుతున్నాను. నా మనవరాలు చాలా చక్కగా పాడుతుంది సుమారు ఏడు సంవత్సరాలకు ముందు మేము గుంటూరు దగ్గర ఒక చిన్న గ్రామంలో వుండేవారం. అప్పుడే పిల్లను దాని మేనత్త కొడుక్కి, పద్నాలుగేళ్లవాడి కిచ్చి పెళ్లి చేశాం. వాళ్లదీ ఆ గ్రామమే ఆ కుర్రవాడు, పెళ్లయిన ఆరు నెలలకి ఎక్కడికో పరారి అయిపోయాడు. అప్పటినుంచి వాడి పత్తాయే లేదు. రెండేళ్ల తరువాత మా గ్రామంలో అగ్నిప్రమాదానికి ఇళ్లంటుకొని మావాళ్లంతా చనిపోయారు. ఎలాగో దీన్ని తీసుకొని బయటపడింది నే నొక్కణ్ణే దీని తలిదండ్రులు కూడా చనిపోయారు. నేనూ, ఈ పిల్లా ఇక్కడికి చేరువలో ఉన్న పెదపాడు గ్రామం చేరుకున్నాం. మూడేళ్ల క్రిందట, ఇది యుక్తవయస్కురాలైంది. అప్పటినుంచీ దీనీ సమస్య నన్ను బాధిస్తోంది. వూళ్లోవాళ్ళంతా లేనిపోని మాట లంటున్నారు. దీనికి నేను తప్ప మరెవరూ ఆధారం లేరు. నా పరిస్థితి రానురాను అర్థాన్నమైపోతోంది. దీని గతేమిటో నాకు తెలియటంలేదు. దీని భర్తగురించి ఎన్నెన్నో ప్రయత్నాలు చేశాను. కాని లాభంలేకపోయింది. అసలు బ్రతికిఉన్నాడో లేడో కూడా తెలియటం లేదు. మీరు గొప్ప జ్యోతిష్కులని తెలిసి వచ్చాను ప్రొద్దున్నే బయలుదేరి మావూరినుంచి నడచి వచ్చాము. మీరు చేసిన పూజ చూసి చాలా ఆనందించాను. నా జన్మ తరించింది. ఇహ మీరు ఏదో ఉపాయం చెబితే ఆ ప్రకారం నడుచుకుంటాను" అన్నాడు ఆ ముసలాయన.

"ఎంత చక్కని పాట పాడేవమ్మా! ఆ నమ్మకమే ఉండాలిగాని, ఉన్నవారిని ఆ భక్త వరదుడు తప్పక కాపాడుతాడు." అన్నారు శర్మగారు. శారదమనసులో తన కాంక్ష తీరినట్లూ, తన జీవితం ధన్యమైనట్లూ అనిపించింది.

రామశర్మగారు ఆయన చెప్పినదంతా సావధానంగా విన్నారు. అప్పుడు సరిగ్గా టైమెంతయిందో పుస్తకంలో రాసుకొన్నారు. ముసలాయన వైపు చూసి "మీ యిద్దరూ ఇవాళ్టికి యిక్కడ ఉండిపొండి. నేను భోజనం కాగానే ఆఫీసుకు వెళ్ళి, సాయంకాలం ఆరుగంటలకు తిరిగి వస్తాను. సాయంకాలం భగవదారాధన అయ్యాక భోంచేసి రాత్రి కూచుందాం. ప్రశ్నకాలం నోటు చేశాను. దాని ప్రకారం ఫలితం ఎలా ఉంటుందో రాత్రి చెప్తాను మీరు లేచి మడి గట్టుకోండి" అన్నారు.

ఇంతలో లక్ష్మీదేవి లోపల్నుంచి వచ్చి ఇద్దర్నీ భోజనానికి లెమ్మంది. శర్మగారు భార్యతో, 'చూడు లక్ష్మి ! ఆ అమ్మాయి చూడు! సాక్షాత్తూ ఆ శంకరుడికోసం తపస్సుచేస్తున్న పార్వతిలా ఉంది కదూ ? ఆమె మొహంలో ఎంత అమాయకత్వం, భక్తీ ఉన్నాయో ? వీళ్లని ఇవాళ్టికి మన యింట్లో ఉండమన్నాను. రాత్రి ప్రశ్న చెబుతా నన్నాను" అన్నారు ఆ అమ్మాయిని బుజ్జగిస్తూ, ఆదరణ చూపిస్తూ.

లక్ష్మీదేవి, "నేను మీకన్నా ముందే వాళ్లని ఉండమన్నాను మీ రిద్దరూ త్వరగా భోం చెయ్యండి, ఆఫీసు టైమైపోతోంది. దా ! అమ్మా! శారదా ! రా!" అంటూ ఆ అమ్మాయిని లోపలికి తీసుకుని వెళ్లింది.

రామశర్మగారు కలెక్టరాఫీసులో హెడ్డు గుమస్తా. బి. ఏ. పాసయిన నలబై అయిదేళ్ల విశిష్ట ప్రకృతిగల వ్యక్తి. ఆయన ఇరవయ్యోయేట, లెక్కల్లో అఖండప్రజ్ఞను ప్రదర్శించి బి. ఏ. పాసయ్యారు. వెంటనే ఏలూరు తాలూకాఫీసులో గుమాస్తాగా చేరారు క్రమంగా కలెక్టరాఫీసులో హెడ్డు గుమాస్తా అయ్యారు చిన్నప్పటినుంచి బహు కష్టాలుపడి చదువుకున్నారు. ఆయన చదువుకుంటూండగానే వివాహమయ్యింది రామశర్మ దంపతులకు సంతానమే కరువైంది గాని, ఇతరలోప మేమీ లేదు. వారిది చాలా అన్యోన్య దాంపత్యం

ఉద్యోగమైన కొద్దికాలానికి ఆయనకు వేద పండితుడూ, సూర్యోపాసకుడూ అయిన హరిహర శాస్త్రిగారితో పరిచయమైంది అది క్రమంగా గురుశిష్య న్యాయంగా పరిణమించింది హరిహర శాస్త్రి ఆయనకు సూర్యోపాసనా విధానం ఉపదేశించాడు. ఆనాటినుంచి శర్మగారు రెండు పూటలా, పూజా, ధ్యానం, జపం తప్ప వేరొక దృష్టి పెట్టుకోలేదు. ఏనాడూ ఆయన వాటిని మానలేదు. ఆయన జీవితంలోనే ఒకేఒక ఆదర్శం పెట్టుకున్నారు. అది భగవంతుణ్ణి పూజించటం. గృహస్థ ధర్మాన్ని పాటిస్తూ అతిథి అభ్యాగతుల నాదరిస్తూ పూజానిర్వహణ చేసేవారు.

ప్రొద్దున్నే లేచి, కాలకృత్యాల్ని తీర్చుకొని, మడి గట్టుకొని పూజాగృహంలోకి వెళ్లి కూర్చొని, ముందర సంధ్యావందనం చేసి, తరువాత జపం చేసుకునేవారు. ఈలోపల ఆయన భార్య పువ్వులూ, గంధం, అక్షతలూ, అగరొత్తులూ, దీపపు వత్తులూ, కలశం మొదలైన పూజాసామగ్రి నంతా సిద్ధం చేసేవారు. ఆయన జపం కాగానే భార్యాభర్తలిద్దరూ పూజ చేసేవారు.

రామశర్మగారి పూజ చూస్తుంటే చూసేవాళ్లకి భక్తి కలుగుతుంది. ధ్యాన, ఆవాహనాది షోడశోపచారాల్ని అతిశ్రద్ధతో కేవలం ఆ భగవంతుడు తన యెదుట ఉన్నట్లు భావించుకొని, ఆయనకు మనసారా అతి శ్రద్ధతో జరుపుతున్నట్లు జరిపేవారు. ఆయన పురుషసూక్తం చదువుతూంటే—ఆ విశ్వస్వరూపుడైన—పరమాత్మ ఆ పూజాగృహంలో సాక్షాత్కరించినట్లుండేది. నైవేద్యం పెడుతున్నప్పుడు స్వామి తన చేతిలోని ఫలాల్ని, పాయసాన్ని ఆతృతతో, ఆప్యాయతతో స్వీకరించినట్లూ, తాంబూలం సమర్పించినప్పుడు స్వామి స్వీకరించి తాంబూలరాగరంజితాధరంతో మందహాసం చేస్తున్నట్లూ ఆయన భావానుభూతి పొందేవారు భగవంతుడికి అన్ని ఉపచారాల్నీ చేస్తూ 'గీతం శ్రావయామ' అన్నప్పుడు ఎవరైనా ప్రక్కనున్నవారు ఒక చక్కని త్యాగరాజకృతి పాడితే ఆయన మహదానందం పొందేవారు. శర్మగారికి సంగీతం అంటే అత్యంత ప్రీతి.

శర్మగారు, అనునిత్యం రెండు పూటలా పూజా,

(39-వ పేజీ చూడండి)

జపం జరిపేవారు ఆయనతోటివా రనేకులు విలాసాలతోనూ, సరదాలతోనూ కాలం గడుపుతూ ఆయనను వట్టి తెలివితక్కువవాని క్రింద జమ కట్టేవారు "ఈ రోజులలో భగవంతుడూ పూజా ఏమి ఎంటి ? అదంతా రిటైరయ్యాక చూసుకో ఎప్పుడు ఇప్పుడు మనకి టైంలేదు హాయిగా, క్లబ్బుకు వెళ్లి, ఏ టెన్నిసో, బిలియర్డ్సో, పేకాటో ఆడుకుందాం పదండి" అని ఒక రిద్దరు అన్నప్పుడు "అది మీకు నచ్చిన పద్ధతి, ఇది నాకు నచ్చిన పద్ధతి" అని ఆయన జవాబిచ్చారు దాంతో అటువంటి విమర్శలు రావడం మానేశాయి

మానవజీవితంయొక్క విలువా, జీవిత పరమార్థం భగవదన్వేషణలోనే ఉందని గ్రహించారు ఆయన కాని అంతమాత్రంచేత శుష్కవేదాంత సంభాషణలతో కాలం గడపక, కర్మయోగిగా, భక్తిమార్గానుసారిగా తన జీవితం గడపదల్చారు అటు ఉద్యోగం శ్రద్ధగా చేస్తూ ఇటు పూజా, జపాదుల్ని, సమర్థతతో నిర్వహించారు

శర్మగారికి జ్యోతిషం బాగా అబ్బింది ఆయన ఇతరులకు జ్యోతిషం ద్వారా ఎంతో సేవ చేయవచ్చునని గ్రహించారు జ్యోతిషం అంటే అదృష్టాన్ని గురించి చెప్పడం మాత్రమే కాదనీ, ఆపదలలో ఉన్న వ్యక్తికి భవిష్యత్తుమీద ఆశ కలిగించి, భగవంతుడిమీద విశ్వాసంతో ఆ యాపదనుంచి తప్పించుకొనేట్లు చేయవచ్చునని ఆయన నమ్మకం ప్రతిరోజూ ఆయన వద్దకు ఎంతోమంది జాతకం చూపించుకోవడానికీ, ప్రశ్న లడగటానికీ వచ్చేవారు వా రందరికీ ఆయనమీద చాలా భక్తీ, విశ్వాసం ఉండేవి ఆయన ఒక్క నయాపైసా కూడా ప్రతిఫలం స్వీకరించేవారు కాదు

ఆయనచేత జ్యోతిషం చెప్పించుకొని నిర్ధనులు ధనికులయ్యారు గొడ్రాళ్లు సంతానవతులయ్యారు అనుకూల దాంపత్యా లెన్నో సుఖజీవితం పొందాయి అయితే ఆయన వద్దకు వచ్చినవా రందరికీ భగవంతుడియందు విశ్వాసం కలిగియుండాలని చెప్తారు లేనివారికి ఆయన కలిగించేవారు ఎంత మూఢాత్మునికైనా నచ్చచెప్పి, బోధించి భగవంతునియందు భక్తి శ్రద్ధల్ని కల్పించి, భగవదారాధనయందు నిమగ్నులయేట్లు చేసేవారు గజేంద్రమోక్షం కథ, ప్రహ్లాదుడి కథ ఉదాహరణలుగా చెప్పేవారు గజరాజును బ్రోచి, బాలుడైన ప్రహ్లాదునికొరకు నరసింహావతారము దాల్చిన విష్ణుమూర్తి, తనను నమ్మిన ఏ ప్రాణినైనా కాపాడుతాడని బోధించేవాడు అనేక పాపాలు చేసినవాళ్లూ, అన్యాయాలూ, దుర్మార్గాలూ చేసినవాళ్ళు, పతితులూ కూడా ఆయన వద్దకు వచ్చేవారు అందరినీ సమాన దృష్టితో సహజ వాత్సల్యంతో ఆదరించేవారు ఆయనలో ఎవరియడలా ద్వేషంగాని, క్రోధం గాని లేవు తనని దైవతుల్యులుగా భావించుకొనేవాళ్ల నైనా సరే, తనమీద కత్తిగట్టి దుష్ప్రచారం చేసే వారినైనా సరే, ఒకేభావంతో ఒకేవిధంగా పలుకరించేవారు ఎట్టివారికైనా ఆపదలో వెనుదీయక సహాయం చేసేవారు

సాయంకాలం పూజా, జపం అయిపోయిన

(28 వ పేజీ తరువాయి)

తరువాత భగవంతుడిమీద స్తోత్రాలు చదవడం హారతివ్వడం, పవళింపుసేవ చెయ్యడం ఆయన అలవాటు ఆనాడు స్తోత్రాలు చదవడ మవగానే శారదను పాడమన్నారు.

శారదది చక్కని గొంతుక. సంగీతం తాత వద్ద బాగా అభ్యసించింది ఆమెలో సంగీతం సభారంజకమైన కళగా గాక భగవదర్పితమైన భావంగా భాసించింది తోడి రాగాలాపన చేసి "కద్దను వారికి కద్దు కద్దని మొరల నిడే, పెద్దల మాటలు నేడబద్ధమౌనా ?" అనే త్యాగరాజకృతి పాడింది. శర్మగారు, ఆ కీర్తన వింటూ చిరునవ్వు నవ్వుకున్నారు

పాట పూర్తవగానే, "ఎంత చక్కని పాట పాడేవమ్మా ! ఆ నమ్మకమే ఉండాలిగాని, ఉన్న

వారిని ఆభక్తవరదుడు తప్పక కాపాడుతాడు. శుద్ధమైన మనసుతో సుస్వరముతో, పద్మ తప్పక భజించే, భక్తులను పాలించడంకన్నా ఆయనచేసే పనేముందమ్మా ?'' అన్నారు శర్మగారు

శారద మనసులో తన కాంక్ష తీరినట్లూ, తన జీవితం ధన్యమైనట్లూ అనిపించింది. తనకు జ్ఞానం వచ్చిన దగ్గర్నుంచీ, తనూ తాతయ్య, ఆ పల్లెటూరూ తప్ప వేరే ప్రపంచం ఎరుగదు సంగీతం, విద్యలా తాతయ్య దగ్గర నేర్చుకుంది చిన్నప్పటినుంచి తాతయ్య కబుర్లవల్ల దైవభక్తి అబ్బింది అయితే దేవుడంటే ఆమె దృష్టిలో, తమ పాకలో ఉన్న రామచంద్రమూర్తి ఫోటో మాత్రమే కన్పించేది తను పాడే పాటలలో భగవంతుని నామ ముందనీ, భక్తులు భగవంతుని పిలిచే పిలుపులూ, కోరే కోరికలూ, చేసే ప్రార్థనలూ అన్నీ తన పాటలలో ఉన్నాయని ఆమెకు తెలియదు.

తండ్రి (కొడుకుతో): ఏరా! నా పర్సులో డబ్బెందుకుతీశావు?... చెప్పరా వెధవా! డొక్క చీరేస్తాను.

తల్లి:- (కొడుకుని వెనకేసుకొస్తూ) ఏం! వాడే తీశాడని ఎందుకనుకోవాలి? నేను తీశానని ఎందుకనుకోగూడదు?

తండ్రి:- ఆ సంగతి నాకు తెలుసు యింకా ఆపర్సులో కొంతడబ్బు మిగిలి ఉంది.

బి. హరగోపాలరావు (రాంచి)

తన భర్తగురించీ, తన వివాహంగురించీ లోకులు అనేక విధాలుగా అంటూంటే, తాతయ్య నిస్సహాయతను వెలిబుచ్చుతూంటే ఎంతో బాధపడేది రాముణ్ణి ఎన్నోవిధాల, తన భర్తను కన బర్చమని వేడుకొనేది ఎన్నో రాత్రులు నిరాహారంగా ఏడుస్తూ పడుకునేది. ఆమె లేత మనసుకు అంతకన్నా ఏంచేయాలో తోచలేదు ఇక్కడ శర్మగారి యింట్లో ఈ భగవంతుని సమక్షంలో తన కాదరణ లభించేసరికి ఆమె మనసు పొంగిపోయింది. ఆమెకి తన జీవితంలో ఈపూజాగృహంలో కూచొని రోజూ పాడటంకన్నా వేరే ఏమీ అక్కరలేదనిపించింది.

ఆరోజంతా లక్ష్మీదేవికి, శారద తన వెనకాల తిరుగుతూ పనులలో సాయం చేస్తూంటే, ఎంతో ఆనందం వేసింది రామశర్మదంపతులకు సంతానం లేదని, ఆయనకు దిగులు లేకపోయినా ఆమె అప్పుడప్పుడు బాధపడేది శారద తనతో తిరుగుతూ, తనకు సేవచేస్తూంటే లక్ష్మీదేవి కెంతో తృప్తి కలిగింది ఆపిల్లంటే ఆమెకు చాలా ప్రేమ కలిగింది శారద తాతగారితో శారదను తమవద్ద ఉంచమని చెప్పింది.

రాత్రి భోజనా లయ్యాక తాంబూలం వేసుకుంటూ రామశర్మగారూ, శరభయ్యగారనే ఆ ముసలి బ్రాహ్మడూ, హాలులో కూర్చున్నారు ప్రతిరోజూలాగా జ్యోతిషం కోసం వచ్చినవాళ్లు పది పన్నెండుమంది దాకా ఆయనకోసం కాచుక్కూచున్నవాళ్ళున్నారు. హాలులోకి రాగానే ఆయన అందర్నీ నవ్వుతూ పలకరించి, తివాసీమీద అందరితోబాటు కూర్చున్నారు వచ్చినవాళ్లలో వర్తకులూ, అధికారులూ, సామాన్యులూ అన్ని తరగతులవారూ ఉన్నారు వీరేకాక సంగీత విద్వాంసులూ, సాహిత్యారాధకులూ తమ విద్యను చూపించి శర్మగారి ఆశీర్వాదం పొందాలని వస్తూంటారు తమ పిల్లలకు పేరు పెట్టమనీ, ప్రారంభించడానికి ముహూర్తం నిర్ణయించమనీ సినిమా జనం కూడా వస్తూంటారు

ఆయన దగ్గరికి ఎలాంటివారైనా వచ్చి, ఒకసారి ఆయనతో మాట్లాడితే చాలు, ఆజన్మాంతం ఆయన శిష్యులై పోవలసిందే ఆయనతో మాట్లాడే ప్రతివారికీ ఆయనకు తామంటే ఎంతో అభిమానం అనే భావం కలుగుతుంది. వారివారి కష్టసుఖాల్నీ, మనోవేదనల్నీ, వ్యాపార విషయాల్నీ, ఆంతరంగిక రహస్యాల్నీ కూడా ఆయనతో చెప్పుకొని సానుభూతి, సలహాలను పొందుతుంటారు, వచ్చినవారు

శరభయ్యగారు అడిగిన ప్రశ్నకాలంలో గ్రహకూటమి ఎలాఉందో చక్రంవేసి చూశారు శర్మగారు ఆయన మొహంవేపు ఆతృతగా శరభయ్యగారు చూచారు శర్మగారిది విశాలమైన వదనం. చెవులు పెద్దవి పిలక ఉంచి గుండు చేయిస్తారు. కళ్లజోడు పెట్టుకుంటారు ఏదైనా క్లిష్టమైన విషయం వచ్చినప్పుడు ఆయనకు తన చేతితో తల నిమురుకోవడం అలవాటు అదేవిధంగా నిమురుకుంటూ "గ్రహాలు కొంతవరకూ అనుకూలమే. లగ్నరాజ్యాధిపతులు బలంగానే ఉన్నారు. సప్తమ భావం కూడా బాగానే ఉంది. కాని కొంత దైవ

బలం అవసరం ఆ అమ్మాయిచేత దేవి ఉపాసన చేయించాలి'' అన్నారు శర్మగారివద్ద ఉండే ప్రత్యేకత అదే ఏదోవిధంగా అవతలవారిచేత భగవధ్యానం చేయించి మరి ఫలితం పొందేట్లు చెప్తారు.

"అయితే బాబూ ! దాని భర్త తిరిగి వస్తాడంటారా ?''

"తప్పకుండా వస్తాడు. అందుకు సందేహమేమీ లేదు"

" అయితే ఎప్పుడొస్తాడో చెప్పగలరా బాబూ ?''

శర్మగారు మళ్ళీ లెక్కలువేసి ఆలోచించారు. పంచాంగం తిరగేసి చూసారు చివరికి " వచ్చే రథసప్తమినాటికి ఆమె కోరిక ఫలిస్తుంది. భర్తను తిరిగి కలుసుకొంటుంది. " అని చెప్పారు.

శరభయ్య ఆనందంతో మిన్నుముట్టాడు. శర్మగారికి నమస్కరిస్తూ "బాబూ ! మీది దైవ


# సంపూర్ణమైన చర్మ ఆరోగ్యమునకు ఒక సబ్బును తయారుచేయుటలో విజ్ఞానము ప్రకృతికి సహాయపడుతోంది

ఉత్తమ్ నీమ్ సబ్బు సూక్ష్మజీవులను నాశనము చేస్తుంది మరియు మీ చర్మ ఆరోగ్యమునకు రక్షణనిస్తుంది. ఉత్తమ్ నీమ్ సబ్బులో విజ్ఞానపు సహాయముతో వేపయొక్క ఆరోగ్యరక్షక మరియు స్వస్థతవరచెడు గుణములు యితర ప్రత్యేకమైన ఔషధములతో కలుపబడినవి. అందువలన దివ్యమైన ఔషధములు చేర్చబడిన యీ సబ్బు మీ చర్మమునకు ఎల్లప్పుడూ రక్షణనిస్తుంది




SISTA'S-MSC-13 A

మోడల్ సోప్ కంపెనీ, పి. బి. నెం. 2287, కలకత్తా

వాక్కు. దానికి తిరుగులేదు ఆ పిల్లదాని అదృష్టం బాగుండి, దాని భర్త తిరిగివస్తే నా ప్రాణం సుఖంగా పోతుంది దాని కష్టం చూడలేకుండా ఉన్నాను" అంటూ కళ్లమ్మట నీళ్లు పెట్టుకొన్నాడు

వీరి సంభాషణ వింటున్న తక్కినవారంతా విషయ మేమిటని శరభయ్య నడిగి తెలుసుకొన్నారు. శర్మగారు ఖచ్చితంగా రథసప్తమి నాటికి శారద భర్త తిరిగి వస్తాడని చెప్పడం వారికి ఆశ్చర్యం కలిగించింది

అంతేగాక ఇది విన్న కొందరికి ఈ విషయం నిజంగా జరిగినట్లయితే జ్యోతిషం గొప్ప శాస్త్రమని నమ్మడానికి వీలవుతుందనే విశ్వాసం కలిగింది

శరభయ్యగారికి చెప్పిన తరువాత తక్కినవారందరకూచెప్పి పంపేసరికి రాత్రి ఒంటిగంటయింది శర్మగారు అప్పుడు పడుకోడానికి వెళ్లారు హాలులో ఛాపమీద శరభయ్య పడుకున్నాడే గాని అతనికి నిద్ర పట్టలేదు ఇది, నిజమా ? కలా ? నిజంగా తన మనుమరాలి భర్త తిరిగి వస్తాడా ? పైగా శర్మగారు చెప్పిన రథసప్తమి గడువు విచిత్రంగా ఉంది ఆయన మొహం చూసినప్పుడు ఆయన చెప్పే తీరు గమనించినప్పుడూ నిజంగా అలా జరుగుతుందేమో ననిపిస్తుంటుంది శరభయ్య ఆలోచించి ఆలోచించి కళ్లు మూసాడు తెల్లవారు జామునే లేచి తన గ్రామానికి మనుమరాలితో సహా బయల్దేరబోయాడు.

లక్ష్మీదేవికి శారదను వదలిపెట్టడం ఇష్టం లేకపోయింది. శారదను తన వద్దనే ఉంచమనీ, ఆమె రోజూ తమతోపాటు పూజచేసి దేవి గురించి ఉపాసిస్తే మంచిదనీ, శరభయ్యను ఆమె కోరారు శరభయ్యకు కూడా ఈ ఏర్పాటు నచ్చింది మనుమరాలికి బుద్ధులు చెప్పి తను తన గ్రామానికి వెళ్లిపోయాడు

శారదకు శర్మగారింట్లో ఉండడం చాలా సంతోషదాయకమైంది వా రిద్దరూ తనను కన్న కూతురులాగా చూసుకొంటున్నారు తను వారితోపాటు ప్రొద్దున్నే లేచి స్నానం చేసి, పూలు కోసుకొచ్చి పూజాగృహాన్ని శుభ్రంచేసి తనకు శర్మగారు చెప్పిన విధానంలో పూజ చేసుకొనేది ఆమె ప్రత్యేక విధి రెండు పూటలా తనకు వచ్చిన పాటలు దేవుడి ముందు పాడడం

శర్మగారికి సంగీతమంటే ఉన్న ప్రీతివల్ల శారద పాటలతో తన్మయం చెందేవారు. ఆయన యింట్లో సాధారణంగా సంగీత విద్వాంసులు నెలల కొద్దీ ఉండిపోవడం మామూలే ఆవూరి కెవరైనా కొత్తగా పాటకులు వచ్చినట్లయితే, వారు ముందర శర్మగారింట్లో బసచేసి, ఆయన ద్వారా పారాలు సంపాదించుకొని, కొంతకాలం తరువాత తమంత తాను ఆయన దగ్గర సెలవు తీసుకొని వేరే కాపురం పెట్టడం జరుగుతుంది

ప్రతి శనివారం శర్మగారింట్లో భజనలు ఏర్పాటు చేసేవారు ఆ భజనల్లో పాల్గొని ఆయన ఆశీర్వాదం పొందడం తమ మహద్భాగ్యంగా అనేకులు భావించేవారు

రెండు నెలలు గడిచేటప్పటికి శారద ఆ యింటి వ్యక్తులలో ఒకర్తె అయిపోయింది. శర్మగారి కేం కావలసినా ఆమెనే అడిగేవారు "అమ్మా! శారదా, నా కళ్లజోడేదమ్మా ?" అనో, "అమ్మా ! అరగింపవే, పాలారగింపవే' అన్న పాట పాడమ్మా, శారదా !" అంటూనో ఎప్పుడూ పిలుస్తూ, పాడిస్తూ శారదను తన సాన్నిధ్యంలో ఉండేట్టు చేసుకునేవారు ఆయన

ఇంటి కెవరైనా అతిథులొస్తే వారి బాధ్యత శారదదే. వారికేం కావాలో కనుక్కోవడం, ఎవరి అలవాట్ల ప్రకారం వారికి అన్నీ అమర్చిపెట్టడం శారద వంతే తను రోజూ చేసుకోవలసిన పూజా, జపం చేసుకుంటూ, శారద ఈ విధులన్నీ సక్రమంగా నిర్వర్తించడం రామశర్మ దంపతుల కెంతో ఆనందం కలిగించింది

## బేరం

పిసినారి పెద్దమనిషి ఒక ఫోటో స్టూడియోలో ఫోటో గ్రాఫరుని యిలా అడిగాడు.

పి. పె. మనిషి:- చిన్న పిల్లలకు ఫోటో తీయడానికి ఛార్జీ ఎలాగా?

ఫోటోగ్రాఫరు:-పన్నెండు మంది చిన్నపిల్లలకు ఛార్జీ పది రూపాయలు మాత్రమే.

పి. పె. మనిషి:- అలాగయితే మరి రెండు సంవత్సరాలతరువాత యిక్కడకు వస్తాను. యిప్పుడు నాకు పది మందిపిల్లలు మాత్రమే. అని చెప్పి గిరుక్కున వెళ్లిపోయేడు.

పి. సోమశేఖర్ (రూర్కెలా-2)

రామశర్మగారికి జ్యోతిషంమీదా, భగవంతుడిమీదా సంపూర్ణమైన నమ్మకం ఉంది రామశర్మగారి మాటమీద శరభయ్యకి నమ్మకం ఉంది శారదకు తన భవిష్యత్తుగురించి తను దిగులు పెట్టుకోవడం అనవసరం అనీ, అది తనకన్నా పెద్దలచేతుల్లో సురక్షితంగా వుందనీ విశ్వాసం ఉంది. కాని లక్ష్మీదేవికి మాత్రం మనసులో శారదగురించి తాపత్రయం హెచ్చుగా ఉంది.

తన భర్త జ్యోతిషం చెప్పే తీరు ఆమెకు తెలుసు ఆయనన్నది అక్షరాలా జరుగుతుంది కాని ఆయన అన్నంతవరకే జరుగుతుంది ఇతరులు వూహించిందంతా జరుగదు. శారద భర్తను కలుసుకొంటుంది. తరువాత ఆమె జీవితం ఎలా ఉంటుందో ? ఆ భర్త శారదను స్వీకరిస్తాడో లేదో ? పైగా ప్రశ్న బలమే కాక దైవబలం కావాలని ఆయన అనడంలో ఉద్దేశ మేమిటి ? ఈ శంకలన్నీ ఆమెను చాలా బాధించేవి రాత్రి పూట తన దగ్గర శారదను పడుకోబెట్టుకొని, ఆమెచేత అనేక పాత విషయాలు చెప్పిస్తూండేది లక్ష్మీదేవి.

ఒకనాడు ఆమె, మనస్సులో ఈ ఆలోచనల తోనే సతమత మవుతూ, పూజా సమయంలో పరధ్యానంగా ఉండింది శర్మగారు నైవేద్యం పెట్టగానే ఆయనకు తాంబూలం అందించే బదులు, శారదను చూస్తూ, హారతి పళ్ళెం అందించింది. శర్మగారు ఆమెవైపు చూశారు ఆ చూపులో సున్నితమైన మందలింపు ఉంది ఆమె వెంటనే తన పొరపాటు తెలుసుకొని, తాంబూలం అందించింది శర్మగారిది బహు సున్నితమైన తత్వం. ఆయన పూజ అవగానే ఆమె పరధ్యానానికి కారణం ఏమిటని అడిగారు ఆమె మనస్సు అసలే వ్యాకులంగా ఉంది అందులో పూజా సమయంలో తను చేసిన తప్పుకు పశ్చాత్తాప పడుతోంది ఆయన అడిగిన వెంటనే ఆమె కళ్లనీళ్లు పెట్టుకొని, "ఏమీలేదు శారద విషయం .." అని కన్నీళ్లు తుడుచుకుంది

శర్మగారు ఆమె మనస్సులోని ఆవేదనని గ్రహించారు. "పిచ్చిదానా ! నీకు దిగులెందుకు. అన్నిటికీ ఆ సర్వేశ్వరుడే ఉన్నాడు శారద చాలా అదృష్టవంతురాలు. నువ్వేమీ బెంగపెట్టుకో నక్కరలేదు" అని అన్నారు లక్ష్మీదేవి మనసుకు తృప్తయింది.

అవాళ మధ్యాహ్నం, శారదా, లక్ష్మీదేవీ కలిసి వక్కపొడి తయారు చేస్తూంటే "పిన్నిగారూ !" అంటూ ఒక నలభైయ్యేళ్ల వ్యక్తి ప్రవేశించాడు. నల్లగా, లావుగా, బట్టతలా, మిడిగుడ్లతో ఉన్న ఆ మనిషిని చూచి శారద తెల్లబోయింది. అతని వెనకాల ఒక కూలివాడు పెట్టె, బెడ్డింగుతోబాటు ఒక ఫిడేలు పెట్టెను గూడా పట్టుకొని వచ్చాడు సామాను దించి కూలీవాడు వెళ్లాడు

"ఓహో ! దక్షిణామూర్తా ! ఎక్కడి నుంచి రావడం ?" అంటూ లక్ష్మీదేవి నవ్వుతూ పలకరించింది.

"ఎక్కడి నుంచి అని చెప్పడం, పిన్నిగారూ! ఇక్కడి నుంచి బయల్దేరి మద్రాసూ, మైసూరూ, బెంగుళూరూ, కోయంబత్తూరూ, మధుర, రామేశ్వరం, తిరుపతి, కాళహస్తి వగైరా వూళ్ళన్నీ తిరిగి వచ్చాను పళనినుంచి సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాన్ని తెచ్చాను, బాబుగారి పూజలోకి. బెంగుళూరునుంచి మీరు తెమ్మన్న చీరలు తెచ్చాను. ఏవూరు వెళ్లినా మనకి అడ్డమే లేదు కదా ! అన్ని వూళ్ళూ మనవే మళ్ళీ ఒకసారి బాబుగార్నీ, మిమ్మల్నీ చూడా లనిపించింది, వచ్చాను. ఈ ట్రిప్పులో మొత్తం వెయ్యి రూపాయల దాకా కచ్చేరీలవల్ల సంపాయించాను కాళహస్తిలో సన్మానం కూడా చేశారు ఖర్చులు పోగా అయిదు వందలు మిగిలాయి అవి స్వామికి సమర్పించడానికి నిశ్చయించాను ఈ అమ్మాయి ఎవరు ?" అని తన ధోరణి ఆపి శారదవంక తిరిగి అడిగాడు.

"మా అమ్మాయే ముందు కాళ్ళు కడుక్కో. అమ్మాయి, శారదా! అతను మనవాడే కాళ్ళు కడుక్కొనడానికి నీళ్ళియ్యి" అంది లక్ష్మీదేవి శారద నీళ్ళు తేగానే, దక్షిణామూర్తి కాళ్ళు కడుక్కొని, అక్కడే కూర్చొని లక్ష్మీదేవితో కబుర్లు చెప్ప నారంభించాడు

శారద కాఫీ గ్లాసుతో తీసుకొచ్చి, దక్షిణామూర్తి కిచ్చింది. "ఓహో! చెల్లాయికి మన సంగతి తెలిసిపోయినట్లుందే! చక్కని కాఫీ చేసిచ్చింది బాగుంది పిన్నిగారూ! నేను రెండు నెలలు ఉండదల్చుకొన్నాను ఈసారి నా పూచీ మీకేమీ అక్కరలేదు. అన్నీ చెల్లాయే చూసుకుంటుంది" అన్నాడు దక్షిణామూర్తి

"బాగుంది నేనేమీ చెప్పకుండా అన్ని విషయాలు నీకెలా తెలిసాయి?" అంది లక్ష్మీదేవి నవ్వుతూ

"మీరు చెప్పడం ఎందుకు? సాక్షాత్తూ పార్వతీదేవిలా కన్పిస్తున్న ఆ అమ్మాయి మీ పిల్ల కాక యింకెవరు? ఈ యిల్లు లక్ష్మీనారాయణు లది ఇక్కడంతా వారి బిడ్డలే అందరికీ సమాన హక్కుంది, ఇక్కడ. పోనీ, మీరు చెబుతానన్నారు గాబట్టి చెప్పండి వింటాను"

"తీరికగా తర్వాత చెప్తాలే. నీ ప్రయాణ విశేషాలు చెప్పు. నిన్ననే అనుకున్నాను — నువ్వొస్తే బాగుండునని సరే, ఇవాళ వచ్చావు"

"నాకు నిన్న గూడూరులో, ఇక్కడికి రావాలనే పూహ కలిగింది నా మనస్సులో కోరిక కలగగానే బాబుగారి ఆజ్ఞ అయిందనుకొని సరాసరి ఏలూరు టిక్కట్టు తీసుకొని వచ్చేశాను"

దక్షిణామూర్తి సాయంకాలందాకా శారదను పలకరిస్తూ, చనువుగా తిరగ నారంభించాడు రాత్రి శర్మగారు రాగానే దక్షిణామూర్తిని చూసి చాలా సంతోషించారు. భగవత్సేవ అవగానే దక్షిణామూర్తి ఒక గంట ఫిడేలుమీద వాయించాడు. శారద కూడా పాడింది ఆమె పాటను దక్షిణామూర్తి ఎంతో మెచ్చుకొన్నాడు ఆమె పాట కచ్చేరీలు చేస్తే గొప్ప పేరు ప్రఖ్యాతులు గడించ గలదని చెప్పాడు. శారదకు దక్షిణామూర్తి వాద్యం దొరకడంతో, తనకు వచ్చిన సంగీతం బాగా సాధకం చేసుకునే అవకాశం లభించింది. శర్మగారు ఆఏడు తాము జరిపించబోయే సూర్య సప్తాహ కార్యక్రమంలో శారద పాటకచ్చేరీ ఉండాలని, దక్షిణామూర్తికి చెప్పారు

ప్రతిరోజూ వేకువజామునే లేచి శారద, దక్షిణామూర్తి ఫిడేలు వాయిస్తూంటే, చక్రవాక రాగంలో "ఉదయాచల తిలకాయ, ప్రణతోస్మి వివస్వతే, గ్రహేశాయ అంబర చూడామణియే ." అని ప్రారంభమయ్యే, సప్తార్య అను సూర్యస్తవాన్నీ, వేంకటేశ్వర సుప్రభాతాన్నీ పాడుతూ ప్రభాతసేవ చేసేది తరువాత శర్మగారు పూజకు కూచునేవారు ఆయన పూజాగృహంలో భగవంతుడు కేవలం వైకుంఠంలో ఆ శ్రీ మహావిష్ణువు, తుంబురుడూ, నారదుడూ మొదలైనవారు గానంచేస్తూ, సప్తఋషులూ దేవతలూ కొలుస్తూంటే ఎలాగుంటాడో అలాగున్నట్లుండేవాడు.

దక్షిణామూర్తి శారదకు సంగీతంలో అనేక విషయాలు నేర్పాడు అతనికి ఆమెంటే ఎంతో అభిమానం కలిగింది. ఆమె దుఃఖమయగాథను తెలుసుకున్నాడు. దక్షిణామూర్తి ఏకాకి అవివాహితుడు గొప్ప ఫిడేలు వాద్యగాడు చిన్నప్పటి నుంచీ అల్లరి చిల్లరగా తిరిగేవాడు అనేక దురభ్యాసా లుండేవి కాని అయిదేళ్ల క్రితం ఎవరో అతన్ని తీసుకువచ్చి శర్మగారికి అప్పజెప్పారు ఆనాటి నుంచీ అతని జీవితం మారిపోయింది. భగవంతుడంటే విపరీతమైన నమ్మకం కలిగింది అంతవరకూ తన జీవనాధారంగా ఉన్న కళకు, కేవలం మానవుల్ని రంజింపజెయ్యటమే పరమార్థ మనుకొన్నాడు కాని శర్మగారి బోధనతో "సంగీత జ్ఞానము, భక్తివినా, సన్మార్గము ." లేదనే నమ్మికకు వచ్చాడు సచ్చరిత్రుడూ, ఆదర్శ కళారాధకుడూ, భగవద్భక్తుడూ అయ్యాడు

శారదకు యిదంతా ఒక నూతన ప్రపంచం ఏ పూర్వపుణ్యంవల్లనో తను వీరి సాంగత్యం పొందుతోంది కాలం ఎలా గడుస్తుందో ఆమెకు తెలియటంలేదు. ఋష్యాశ్రమంలో ఉన్న కన్యలా

> ఒకవ్యక్తి:-ఎవరండీ! పోలీస్ స్టేషనుముందు అంత ధైర్యంగా జేబు కొట్టారు.
>
> రెండవవ్యక్తి: నేనేనయ్యా పోలీస్!
>
> డి. పి. రెడ్డి (ఇసుకపాలెం)

కేవలం పుణ్య దంపతుల సేవతోనూ, సంగీత సాధనతోనూ రోజులు గడుపుతోంది శారద పాటకు దక్షిణామూర్తి మెరుగులు దిద్ది, స్వరకల్పనలోనూ, రాగాలాపనలోనూ, పల్లవి పాడడంలోనూ, కచ్చేరీ పోకడలు నేర్పాడు శారద తాత శరభయ్యగారు కొన్ని స్వంతంగా కీర్తనలు వ్రాశారు. వాటిని శారద పాడి వినిపిస్తూంటే దక్షిణామూర్తి ఎంతో మెచ్చుకునేవాడు.

శరభయ్యగారి కీర్తనలు పాడుతూన్నప్పుడు శారద బుగ్గలు ఎరుపెక్కేవి కళ్ళు దించేసుకుని సిగ్గుపడుతున్న ట్లుండేది శారదకు పాత విషయాల్ని జ్ఞాపకంతెచ్చే ప్రత్యేకత ఏదో ఆ కీర్తనలలో ఉందని దక్షిణామూర్తి అనుమాన పడేవాడు

రెండు నెలలు పూర్తికాగానే దక్షిణామూర్తి మద్రాసు వెళ్లాలని బయల్దేరాడు. శర్మగారు రథసప్తమికి జరిపే ఉత్సవాలకు పది రోజులు ముందుగా రమ్మని చెప్పారు. అలాగే వస్తాననీ, ఉత్సవ ఏర్పాటులన్నీ తనే చూసుకుంటాననీ చెప్పాడు, దక్షిణామూర్తి.

ప్రతిసంవత్సరమూ రథసప్తమికి ఆరు రోజులు ముందు నుంచీ ఆరంభించి, సప్తమితో సహా ఆ ఏడురోజులూ భారీఎత్తున సవితృదేవునికి ఉత్సవాలు చేయించేవారు శర్మగారు పెద్ద పెద్ద పందిళ్ళు వేయించి ఋత్విజుల్ని రావించి ఆవరణ మధ్యలో మండపం కట్టించి దానిమీద సూర్యదేవుణ్ణి విశ్వమానవ కళ్యాణార్థం పూజించే వారు ఆ వారం రోజులూ హరికథలూ, పాటకచ్చేరీలూ, ఉపన్యాసములూ, పురాణ పఠనాలూ మొదలైన కార్యక్రమాల్ని ఏర్పాటుచేసి, ఆంధ్ర దేశంలో ఉన్న ప్రముఖ సంగీత విద్వాంసుల్నీ, పండితుల్నీ, హరికథకుల్నీ సత్కరించేవారు ఎందరో కళాకారుల్ని సన్మానించేవారు ఆఖరిరోజున కళ్యాణం జరిపించేవారు హరిహరశాస్త్రిగారూ, వారం రోజులు దీక్షలో ఉండి కార్యక్రమం జరిపించే వారు రామశర్మ దంపతులు, దీక్షతో మంటపం వద్దనే కూర్చుండి పూర్ణాహుతి అయ్యేదాకా కదలి వచ్చేవారు కాదు రోజూ వేలకొద్దీ బీదలకు అన్నదానం జరిగేది

దక్షిణామూర్తి పాటకచ్చేరీ ఏర్పాటు లన్నీ చేసేవాడు ఇతర కార్యక్రమా లన్నీ కూడా ఆయా రంగాలలో సమర్థులైన వ్యక్తులచే నిర్వహింపబడేవి

మద్రాసునుంచి ఉత్సవాలకు పది రోజులు ముందరగానే దక్షిణామూర్తి వచ్చాడు పాట కచ్చేరీ ప్రోగ్రాములన్నీ మద్రాసులో ఉండగానే నిర్ణయించి, నలుగురు దాక్షిణాత్యుల్ని కూడా ఆహ్వానించాడు ప్రతి సంవత్సరమూ నాయుడు గారి ప్రోగ్రాం ఒకటి విధిగా ఉంటుంది శారద పాటకచ్చేరీ మొదటి రోజునే ఏర్పాటు చేశారు ఆ సంవత్సరం సాధారణంగా ఆహ్వానితులైన విద్వాంసు లందరూ మొదటి రోజునే వచ్చి ప్రతిరోజూ ప్రభాతసేవలో పాల్గొనడం ఆచారం

దక్షిణామూర్తి స్నేహితులు శివన్, ముత్తుస్వామి, రామస్వామి, కమలాకరన్ అను నలుగురు సంగీత విద్వాంసులు మద్రాసునుండి వచ్చారు. రాజమండ్రీ నుంచి పైడిస్వామి సన్నాయి వాయించడానికి వచ్చాడు బెజవాడనుండి రామకృష్ణయ్యగారు వచ్చారు పేరూరునుంచి వేదపండితులు వచ్చారు

మొదటిరోజు విగ్రహప్రతిష్ఠాపనా, పూజా జరిగిం తరువాత సంతర్పణ జరిగింది సాయంకాలం శారద పాటకచ్చేరీ ప్రారంభమైంది

అదే శారద జీవితంలో మొదటిసారి స్టేజి ఎక్కడం అయినా ఎక్కడా తొణుకూ, బెణుకూ లేకుండా, గురుస్తుతి చేసి 'వాతాపి గణపతిం భజే' అన్న పాటతో కచ్చేరీ ప్రారంభించింది. సభలో వెయ్యి మందికి పైగా నిశ్శబ్దంగా వినసాగారు

ఆమె రూపమే అపర శారదాదేవిలాగ ఉంది. చక్కని కంఠంతో ఆమె పాడుతూంటే విన్నవారు ముగ్ధులయ్యారు మద్రాసునుంచి వచ్చిన విద్వాంసులలో కమలాకరన్ విభ్రాంతు డయ్యాడు. శివన్ మొదలైనవారు చాలా మెచ్చుకున్నారు. ఆమె చేసిన రాగ ప్రస్తారం, స్వరకల్పనా అపూర్వంగా ఉంది. ఆమె ప్రక్కన దక్షిణామూర్తి ఫిడేలు వాయిస్తూ ఆమె ఏఏ రాగాల్ని బాగా పాడగలదో వాటిని పాడింపించాడు. కాని శరభయ్యగారి కీర్తనలు వేటినీ పాడవద్దన్నాడు. అంటేకాకుండా

ఆమె వివాహిత అని తెలిపే చిహ్నాలను గుప్తంగా ఉంచమనీ, చూసేవారికి ఆమె మెడ బోసిగా కన్పించేట్లు అలంకరించుకోమని చెప్పాడు. శారద అలాగే అలంకరించుకుంది.

శారద ప్రోగ్రాం అవగానే ఆడియన్సు ఆమెను ఎంతో మెచ్చుకున్నారు. ఆ వూరిలోని ప్రముఖ వ్యాపారస్థు లొకరు ఆమెకు బంగారు పతకాన్ని బహూకరించారు. రామకృష్ణయ్యగారు ఆమె గానాన్ని ప్రశంసిస్తూ, ఆమెకు మంచి భవిష్యత్తు కలదని ఆశీర్వదించారు

రాత్రి హరికథ అయ్యాక దక్షిణామూర్తి స్నేహితుల బసలోకి రాగానే నలుగురూ శారద గురించి వివరాలు అడగడం ప్రారంభించారు దక్షిణామూర్తి ఆమె తన చెల్లెలని మాత్రమే చెప్పాడు.

శారదను చూచినదగ్గర్నుంచీ కమలాకరన్ ఆమె సౌందర్యానికి దాసుడై పోయాడు రోజూ ప్రభాతసేవలో ఆమె దర్శనం కోసం ఎదురు చూసేవాడు. దక్షిణామూర్తి పైకి తెలియనట్లు నటిస్తూ కమలాకరన్ ఆతృతంతా కనిపెట్టాండే వాడు.

మూడవరోజు రాత్రి కమలాకరన్ దక్షిణామూర్తితో మాట్లాడాలని తన బసకు తీసుకు వెళ్లాడు అతన్ని. ముందర అవీ, ఇవీ మాట్లాడి తరువాత శారదను చూస్తూంటే తన మనసు తన వశం తప్పిపోతోందనీ, ఆమెను తను మన సారా ప్రేమిస్తున్నాననీ చెప్పాడు

దక్షిణామూర్తి నవ్వుతూ "అయితే శారద గునక ఇష్టపడితే, వెంటనే ఆమెను భార్యగా స్వీకరిస్తావా ?" అని అడిగాడు.

కమలాకరన్ "తప్పకుండా, పవిత్రమూర్తి సాక్షిగా స్వీకరిస్తాను" అన్నాడు.

"నీ కింతకుముందు వివాహం కాలేదా ?"

"అయింది గాని, నా భార్య చనిపోయింది"

దక్షిణామూర్తి "శారద కింతకుముందు వివాహమైంది కారణాంతరాలవల్ల ఆ విషయం దాచవలసి వచ్చింది ఇప్పుడు నువ్వు ఇంత నొక్కి అడుగుతున్నావు కాబట్టి చెప్తున్నాను" అన్నాడు

కమలాకరన్ తెల్లబోయాడు. "నిజమేనా ?" అన్నాడు తడబడుతున్న గొంతుకతో. కమలాకరన్ ఈ విషయం విని ఎంత బాధ పడుతున్నాడో దక్షిణామూర్తి గ్రహించాడు అతని ఎడల సానుభూతి చూపించాడు. కమలాకరన్ ఖిన్నవదనంతో విచారిస్తూ మాట్లాడకుండా ఉండిపోయాడు. తరువాత నాలుగు రోజులూ కమలాకరన్ ఉత్సాహంగాలేడు.

వరుసగా నాయుడుగారి కచ్చేరీ, శివన్ మొదలైనవారి కచ్చేరీలు నాలుగురోజులు జరిగాయి ఆఖరిరోజు రథసప్తమి సాయంకాలం కమలాకరన్ పాటకచ్చేరీ ఏర్పాటయింది.

ఆరు రోజుల్నుంచీ శరభయ్యగారు, ఉత్సవాల్ని చూద్దామని వచ్చి కూడా వంట్లో బాగులేక బయటకు రాలేదు. రథసప్తమినాడు తెల్లవారిన దగ్గర్నుంచీ ఆయన మనస్సు ఆరాటపడసాగింది. శర్మగారు గడువుపెట్టిన రోజు వచ్చింది. తన మనుమరాలి భర్త ఎలా ఉన్నాడో, ఎక్కడనుంచి వస్తాడో అనుకుంటూ ఆసరణంతా వంట్లో జ్వరంతోనే తిరిగేస్తున్నాడు. కనిపించిన పెద్ద మనుష్యులతోనల్లా ఈ విషయం చెప్పసాగాడు "బాబూ ! పల్లగా ఉంటాడు గిరజాల జుట్టు వాడు. ఎడంచేతిమీద మచ్చ ఉంటుంది. ఇరవై రెండేళ్లుంటాయి. మీకు కనిపిస్తే నాకు చెప్పండి" అంటూ అందర్నీ అడగ నారంభించాడు కొందరు "తాతగారూ ! ఒకవేళ అతను మీకోసం మీరుండే వూరికి వస్తాడేమో ?" అన్నారు శరభయ్యగారు "అవును బాబూ, అదీ నిజమే. ఎలా—ఎలా" అని తనిక్క డుండిపోయాడు. అత నక్కడికి వస్తాడేమోనని దిగులుపడ్డాడు.

అసలే వంట్లో నీరసంగా ఉందేమో, మనస్సు వ్యాకులతజెంది, శరీరం స్వాధీనంలో లేక శరభయ్యగారు మొహం తిరిగి పడిపోయారు శారద ఆయనకోసం వెతుక్కుంటూ వచ్చి, ఇద్దరు మనుష్యుల సహాయంతో ఆయన్ని గదిలో మంచం మీద పడుకోబెట్టి ఆయనకు సేవ చెయ్యసాగింది

శారద మనస్సు కూడా దిగులుగానే ఉంది తాతయ్య పరిస్థితి ఈవిధంగా ఉంది. శర్మగారు ఈరోజు తను భర్తను కలుసుకొనే రోజని చెప్పారు. అప్పుడే మధ్యాహ్నమైంది. ఇంతవరకూ అటువంటి జాడేమీ లేదు. మనస్సు, ఎంత భగవత్ప్రార్థనలో నిమగ్నం చేద్దామన్నా ఎదురు తిరుగుతోంది శరీరంలో సత్తువంతా హరించి పోయినట్టయింది తాత నీరసంగా మూలుగుతూ కళ్లు మూసుకు పడుకున్నాడు. శారదకు తెరలు, తెరలుగా దుఃఖం రాసాగింది ఆపుకోలేక ఏడ్చేసింది.

ఇంతలో గది బైట అడుగుల చప్పుడైంది శారద కళ్లు తుడుచుకుని ద్వారంవేపు చూసింది దక్షిణామూర్తి పళ్లూ, గ్లూకోజు డబ్బా, మందు సీసా తీసుకొని వచ్చాడు దగ్గరగా వచ్చి శారద మొహం చూశాడు.

"చెల్లాయి ! ఏడుస్తున్నావా ? ఎందుకమ్మా? ఇవ్వాళ నీ జీవితంలో మహత్తరమైన రోజు దిగులుపడకు నీకు భగవంతుడు సాయం చేస్తాడు ఈ పళ్లరసం, మందూ తాతయ్య కిచ్చి వెళ్లి నువ్వు భోజనం చెయ్యి సాయంకాలం మంచి కచ్చేరీ ఉంది. నేను ఫిడేలు, ప్రక్కవాద్యం, వాయిస్తున్నాను. నువ్వు బాగా అలంకరించుకొని తాతయ్యని కూడా తీసుకుని రావాలి. బాబుగారూ, పిన్నిగారూ వెయ్యి కళ్లతో మనల్ని కాపాడుతుంటే, ఎందుకమ్మా, దిగులు ?" అన్నాడు

"అలా—జరుగుతుం దంటావా ? అన్నయ్యా!" అంది శారద అతనిని చూస్తూ.

"తప్పకుండా జరుగుతుందమ్మా. అందుకు సందేహమేమీ లేదు. నీ భర్తను నువ్వు తప్పక కలుసుకొంటావు చక్కగా అలంకరించుకొని పాట కచ్చేరికి రా." అని చెప్పి దక్షిణామూర్తి వెళ్లిపోయాడు.

సాయంకాలం చక్కగా అలంకరించుకొని శారదా కొంచెం నీరసంగా ఉన్నా అలాగే నడుస్తూ శరభయ్యా పాటకచ్చేరీకి వచ్చారు జనం చాలా మంది వచ్చారు. పూజామంటపం కెదురుగా ఉన్న స్టేజిమీద దక్షిణామూర్తి ఫిడేలు శృతులు సరి చూసుకుంటున్నాడు. రాఘవయ్య అనే ఆయన మద్దెల సరిగా పలుకుతోందో లేదో పరీక్షిస్తున్నాడు కమలాకరన్ (పట్టు పంచెను అరవ పద్ధతిలో కట్టుకొని, సిల్కు చొక్కామీద జరీ కండువా వేసుకొని) ముందు స్వామికి సాష్టాంగ దండప్రణామంచేసి, తరువాత రామశర్మ దంపతులకు నమస్కరించి వారి ఆశీర్వచనం పొంది తీర్థ ప్రసాదాల్ని తీసుకొని స్టేజిమీదకు వచ్చి కూచున్నాడు.

శరభయ్యగారు ప్రేక్షకులలో తన మనుమరాలి భర్త కనిపిస్తాడేమోనని అందరి మొహాల వంకా ఎగాదిగా చూస్తున్నాడు ఇంతలో కమలాకరన్ కొంచెం రాగాలాపన చేసి ఒక పాట ప్రారంభించాడు

అది శరభయ్యగారు వ్రాసిన పాటే.

ఆ పాట విని శరభయ్యగారు "ఆ !" అని స్టేజివైపు చూశాడు శారద కూడా ఆశ్చర్యపోయింది. కమలాకరన్ పాడుతున్నకొద్దీ శరభయ్యగారు అతని గొంతుకనీ, మనిషినీ పరిశీలిస్తూ మెల్లిగా నడుచుకుంటూ స్టేజి దగ్గరకు వెళ్ల నారంభించారు. కమలాకరన్ కూడా శరభయ్యగారిని చూసి పాట ఆపాడు శరభయ్యగారు దగ్గరికి వెళ్లి అతన్ని గుర్తించారు

"కమలాకరం ! వచ్చావా—వచ్చావా ! నాయనా! ఎన్నాళ్లకు! ఎన్నాళ్లకు !" అంటూ శరభయ్యగారు కమలాకరాన్ని కౌగలించుకొన్నారు స్టేజి ఎక్కి.

కమలాకరం "తాతా ! నువు బ్రతికే ఉన్నావా? మీరంతా అగ్నిప్రమాదంలో చనిపోయారని చెప్పారు" అని ఆశ్చర్యానందాలతో ఆయన చేతులు పట్టుకొని అందరిగురించి అడగ నారంభించాడు. సభంతా అల్లకల్లోలమై పోయింది

సభికులంతా "ఏమిటిది ?" అని అడగ సాగారు. దక్షిణామూర్తి వెంటనే లేచి "సభికులారా ! కొద్దికాలం మీరు ఓర్పువహిస్తే సభ కొన సాగుతుంది. ఈ శరభయ్యగారి మనుమరాలి భర్త కమలాకరం ఏడేళ్లక్రితం ఎవ్వరికీ తెలియకుండా దక్షిణాదికి వెళ్లి, అక్కడ సుప్రసిద్ధ సంగీత విద్వాంసులవద్ద శుశ్రూషచేసి గొప్ప విద్వాంసుడయ్యాడు అతని జాడ తెలియక ఈ తాతా మనుమరాళ్లిద్దరూ నిరాశ జెంది శ్రీరామశర్మగారి నాశ్రయించారు వారి ఆశీర్వాదంవల్ల కమలాకరన్‌ను నే డిక్కడ కలుసుకొన్నారు. మొదటి రోజు పాటకచ్చేరీ చేసి మీ అందరి మన్ననలందిన శారదయే ఇతని భార్య" అని చెప్పాక సభికులు నర్శాకు కూచున్నారు. ★



దమ్మిడీకూడా లేదంటే ఎందుకు అరుస్తావ ?

చిత్రకారుడు. యల్. లక్ష్మయ్యచౌదరి

(ముదవపల్లె)